అబ్బాయి పుట్టాలని బాలామణి, అమ్మాయే పుట్టాలని ఆనంద్ మధ్య మొదలైన వాదం పెద్ద గొడవగా మారి, మూ డ్రోజులుగా భార్యా భర్త లిద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకోవడం మానేశారు.

"ఇ దంతా గొడ వెందుకు. పుట్టేది అమ్మాయో, అబ్బాయో అంతా ఆ దేవుని చేతిలో ఉంది." ఇద్దరికీ ఎంతో ఆప్యాయమైన బామ్మ తటస్థ వాదం.

నాలుగో రోజు - ఇక ఆగలేని ఆనంద్ - "బాలా! అనలు కొడుకే ఎందుకు కావా లనుకుంటున్నావ్? ఒక డున్నాడు కదా బడుద్ధాయి!" కోపాన్ని దిగమింగుకోలేక గట్టిగా అన్నాడు.

"అది కాదండీ! మా వంశంలో ముగ్గురు కొడుకులు పుట్టాక గానీ కూతురు పుట్టదటండీ. అలా అయితేనే నంసారం ఎంతో శుభప్రదంగా సాగుతుందట." అనలు విషయం చెప్పింది అర్థం చేసుకొంటా డనే ఆశతో బాలామణి.

"ఇ దో కథ కూడా ఉం దన్నమాట! అయితే బాగా ఆలోచించవలసిందే" అన్నాడు రెండో కాన్పుకు పాపే పుట్టాలని కోరుకునే ఆనంద్.

"అలా అనకండీ! బాబే పుట్టాలనీ, మన నంసారం ఆనందమయం కావాలనీ ఆ తిరుపతి వెంకన్నకు, యాదగిరి నర్సింహస్వామికి, ఇంకా తెలుసున్న దేవుళ్లకూ, దేవతలకూ మ్రొక్కానండీ. ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోండి. దేవుడు క్షమిస్తాడు" అంటూ భర్త వేపు జాలిగా చూసింది బాల.

ఆమె మాటలలోని అమాయకత్వం భర్తపై ప్రేమను ప్రస్ఫుటింపచేస్తోంది.

"అహ! దేవుళ్ల పద్ధతి కూడా ఉం దన్నమాట కోరికలు ఫలించడానికి. నేను నీకంటే ఎక్కువగా నియమ నిష్ఠలతో పూజలు చేస్తాను. అంతేకానీ, నన్ను నీ దారిలోకి మళ్లించడానికి ప్రయత్నం చేయకు. అనలే కోపం వీర లెవల్లో ఉంది" ఏ మూలా తన ముఖంలో ఆనందపు ఛాయలు కనిపించకుండా కంద గడ్డలా మార్చేశాడు ఆనంద్.

ఎప్పుడూ కోపంగా ఉండని భర్త ముఖాన్ని అలా చూసేనరికి న వ్వొచ్చింది బాలకు.

** ** **

బాలకు ఇప్పుడు మూడో నెల. వామ్మోయ్! ఇంకా ఆరు నెలలే నమయం. ముందు జాగ్రత్త పడాలి మరి! లేకుంటే కొంప మునిగిపోతుంది. ఈ నమయంలో నేను ముందు జాగ్రత్త తీసుకోకుంటే కొడుకే పుడితే? వద్దు... వద్దు! కలలో కూడా ఈ వార్త వినొద్దు!

పది రోజులుగా భార్యా భర్తలు ఎడముఖం పెడముఖంగా ఉంటున్నారని బామ్మ ద్వారా తెలిసింది బాలామణి అన్నయ్య కారుణ్యకు. అనుకోకుండానే ఇంటిలో ప్రత్యక్షమైన అన్నయ్యను చూసి ఆశ్చర్యపోయింది బాల. ఎప్పటినుంచో దాచుకున్న కన్నీరు ఎంత వద్దనుకున్నా ఉబికి వచ్చింది. పరిస్థితిని చక్కదిద్దుతానని చెల్లాయిని వారించాడు కారుణ్య.

ఆఫీసు నుంచి ఇంటికి రాగానే బామ్మర్దిని చూసిన ఆనంద్ - తనకూ, బాలకూ మధ్య గొడవ నంగతి తెలియనీయకూడదని మనసులో గట్టిగా అనుకొన్నాడు. లేని నవ్వును పెదాలపైకి తెచ్చుకొని కారుణ్యను పలకరించాడు. పది రోజుల్లో తొలిసారిగా నవ్విన భర్త ముఖాన్ని చూసిన బాలకు




ఎనలేని ఆప్యాయత పుట్టి, ఆనంద సాగరంలో మునిగిపోయి, ఇద్దరికీ బోర్నవిటా కలిపి తెచ్చి ఇచ్చింది.

కారుణ్య వచ్చి రెం డ్రోజులైంది. అనలు విషయం గురించి తాను గానీ, ఆనంద్ గానీ ప్రస్తావించలేదు.

ఓ రోజు సాయంత్రం తెగ ఆలోచిస్తున్న బావను - "ఏంటి, బావా! ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నావ్?" అడిగాడు కారుణ్య.

"గర్భంలో పెరుగుతున్న శిశువు ఆడో, మగో తెలుసుకోవడానికి ఏవేవో పరీక్ష లున్నాయట కదా! దాని గురించి ఏ డాక్టర్ దగ్గరి కెళ్లాలా అని ఆలోచిస్తున్నాను." అదే ఆలోచనా లోకంతో ఉండి చెప్పి, ఎదురుగా ఉన్న కారుణ్యను చూసి నాలు క్కరుచుకున్నాడు ఆనంద్.

ఇంతలో ఆనంద్ బామ్మ వచ్చింది.

"అవును, బావగారూ! మీ కీ ఆలోచన ఎందు కొచ్చింది? కారణం చెప్పరూ?" నమయం వచ్చిందని అడిగేశాడు కారుణ్య.

"ఏమని చెప్పను, కారుణ్యా! ఈ పేపర్లో వార్త చదివితే నీకే తెలుస్తుంది నా బాధ!" అంటూ అన్నీ కోల్పోయిన వాడిలా ఓ పోజు పెట్టి ఓ పేపర్ కటింగ్ ఇచ్చాడు ఆనంద్ కారుణ్యకు.

ఆ పేపర్ కటింగ్ పెద్దగానే చదివాడు కారుణ్య - "పాపులేషన్ సర్వే కమిటీ వారు జరిపిన పరిశోధనలో ఆనక్తికరమైన కొన్ని విషయాలు వెల్ల డయ్యాయి. దేశంలో ఆడవాళ్ల జనాభా మగవాళ్ల జనాభా కంటే కొంచెం తక్కువగా ఉంది. ఆడ శిశు వంటే అయిష్టత, శిశు నిర్ధారణ పరీక్షలు ఇలాగే కొనసాగితే ఆడవాళ్ల జనాభా మరీ తగ్గిపోతుంది."

అంత చదివినా అర్థం కాని కారుణ్య - "ఈ వార్తకూ, నీకు కూతురు పుట్టా లనుకోవడానికి నంబంధ మేమిటి?" అడిగాడు ఆనంద్‌ను..

"నంబంధం ఉంది కారుణ్యా! వరకట్న నమస్యను నమూలంగా నిర్మూలించే బదులు పెంచాలనే ఉద్దేశంతో కన్న బిడ్డలని చూడకుండా అమ్మాయిలను చిన్నచూపు చూస్తూ, అబ్బాయి లంటే అనురాగం పెంచుకొంటున్నారు తల్లిదండ్రులు. తమ వంశాన్ని అబ్బాయైతే వృద్ధి చేస్తాడని ఆలోచించే తల్లిదండ్రులు దానిలో భాగస్వాములైన అమ్మాయిల గురించి ఆలోచించడం లేదు. ఆడయితేనేం, మగయితేనేం - ఎవరైనా సరే 'ఇద్దరు పిల్లలు ఇంటికి ముద్దు' అని నరిపెట్టుకుంటేనే నర్వోన్నతకి కారణభూతులం కాగలము. శిశు నిర్ధారణ పరీక్షల. వైపు మొగ్గు చూపుతూ, ఆడ శిశువు లంటే అసహ్యపడుతూ పోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలను అర్థం చేసుకోవట్లేదు. ఈ తరుణంలో ముందు జాగ్రత్తగా నేను ఆడపిల్లనే కోరుకుంటున్నాను. అందుకు అందరిలాగా నేను అమ్మాయి పుడితే బాధపడను. ఈ వార్త చదివిన తరువాత నాలో ఈ ఆలోచన మరీ బలంగా రూపొందుకొంది" అంటూ కొద్ది క్షణా లాగాడు. "నీ కో విషయం తెలుసా? నేను అల్లుడుగా చేసుకోబోయేవాడిని ఏం కోరుతా నో తెలుసా?" అన్నాడు.

"ఏం కోరుతా వు?" ఆనక్తిగా అడిగాడు కారుణ్య.

"నా కొడుకుకే ఓ అమ్మాయిని వెదకి పెట్టమంటా, భవిష్యత్తులో ఈ వార్త ప్రకారం జరిగిం దనుకొంటే." చెప్పాడు మరింత నవ్వుతూ ఆనంద్.

ముగ్గురు అబ్బాయి లుండి ఆపరేషన్ చేయించుకున్న కారుణ్య ఆలోచనలో పడ్డాడు. ★